# పత్రికా ప్రకటన

**తేది.23-01-2017.**

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమీషనర్

విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగనున్న గణతంత్ర దినోత్సవం-2017 ఏర్పాట్లను విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు పరిశీలించడం జరిగింది.

ది.23.01.2017న ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంను సందర్శించిన పోలీస్ కమీషనర్ గణతంత్ర దినోత్సవానికి విచ్చేసే ముఖ్య అతిధులు, ప్రముఖుల భద్రత, పార్కింగ్ ప్రదేశాలు తదితర ఏర్పాట్లను పరిశీలించి పోలీస్ అధికారులకు పలు సూచనలు జారీ చేయడం జరిగింది.

కార్యక్రమంలో విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ హరికుమార్ ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ అశోక్‌కుమార్ ఐపిఎస్, లా & ఆర్డర్ 1 డిసిపి శ్రీ ప్రవీణ్ ఐపిఎస్, ట్రాఫిక్ డిసిపి శ్రీ క్రాంతి రాణ టాటా ఐపిఎస్‌లు పాల్గొన్నారు.

--xx--